# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం 24 నవంబర్ 2024 , పేజీలు 05






## సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 23నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్లో సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్లైన్ పోర్టల్లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని తహశిల్దార్ శ్రీనివాస్రావు దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ కలిసి సర్వే వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రత్యేక అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించి జిల్లాలోని అన్ని కుటుంబాల వివరాలను నిర్దిష్ట నమూనాలో పొందుపరిచిన అంశాల ప్రకారం పూర్తి స్థాయిలో సేకరించడం జరుగుతుందని తెలిపారు.




తరువాయి 2లో

### నరేంద్ర మోడీ పై నమ్మకంతో

## మహారాష్ట్ర ప్రజలు

## బిజెపికి పట్టం

❀ కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలను నమ్మని మరాఠీలు ❀ బిజెపితోనే ప్రజలు క్షేమంగా ఉంటారనే నమ్మకం❀ ఆదిలాబాద్ జిల్లా తరఫున మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు ❀ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



2 లో

### శాంతిభద్రతలను

## పరిరక్షించటమే

**మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం**

**బెల్లంపల్లి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:** అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉన్న





సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండము పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్లో బెల్లంపల్లి ఆర్ఐ అడ్మిన్ వామన మూర్తి ఆధ్వర్యంలో బెల్లంపల్లి, మంచిర్యాల, జైపూర్ సబ్ డివిజన్ సివిల్, ఎఆర్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు.

మిగితా.... 2లో

### విద్యార్థులతో కలసి భోజనం చేసిన అదనపు కలెక్టర్

**ఆదిలాబాదు టౌన్, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని స్థానిక సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని, స్టోర్ రూం ను అదనపు కలెక్టర్



శ్యామలదేవి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ, భోజనం,ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బోజనం చేశారు.ప్రిన్సిపాల్లలితకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## పకడ్బందీగా

## నిర్వహించాలి




వివరాలు 4లో

▶ జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ▶ సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ▶ 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలి ▶ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత యంత్రాల యజమానులు, డ్రైవర్లపై క్రిమినల్ కేసులు ▶ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

### మత్తు పదార్థాల తనిఖీకి

## జాగిలాల వినియోగం

**- జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల**



2లో

### అంగన్వాడీల్లోని చిన్నారులందరికీ

## నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

అంగన్వాడీల్లోని చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని నాయిడివాడలో గల అంగన్వాడీ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు





అందుబాటులో ఉంచాలన్నారు.

మిగితా... 2లో

# సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి..**



ఈ క్రమంలో సేకరించిన సమాచారాన్ని నమోదు చేయడంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేటర్లు రోజులో వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో చేయాలని, ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా వివరాల నమోదులో శ్రద్ధ వహించాలని తెలిపారు.

అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాలు, రిజిస్టర్లు, ఆహార సామాగ్రి నిల్వలు, భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సామాగ్రిని



వినియోగించాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, కార్యచరణ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యతపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి పాఠ్య విషయాలలో వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు బయట నుండి ఆహారం తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా శుద్ధమైన నీటిని అందించేందుకు ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పై నమ్మకంతో మహారాష్ట్ర ప్రజలు బిజెపికి పట్టం కట్టారు

## - ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాదు,23నవంబర్,సూర్య మేజర్ న్యూస్ :**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పై, పార్టీపై నమ్మకంతో మహారాష్ట్ర ప్రజలు నేడు బిజెపి, మా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహారాష్ట్రలో బిజెపి పార్టీ గెలుపు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి,మంత్రులు నాయకులు మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పాల్గొన్న ప్రచార కార్యక్రమాల్లో ఆరు గ్యారెంటీలను అమలు ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పినప్పటికీ మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రచార సభల్లోనే నాయకులు మాట్లాడుతున్నప్పుడే అక్కడి ప్రజలు మీరు తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని ఇక్కడేలా అమలు చేస్తారని నిలదీసిన సందర్భాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ, శివసేన పార్టీ, ఎంఐఎం పార్టీ మద్దతిస్తుందని సమయం పార్టీతోనే మేము అధికారులకు వస్తామని మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గొప్ప కలలు కన్నారని గుర్తు చేశారు. మహారాష్ట్ర ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని మన మందరం క్షేమంగా ఉంటామని తెలుసుకున్నారని అన్నారు. తెలంగాణలో మోసం చేసినట్టే మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ మోసం చేసే ప్రయత్నంనీ ప్రజలు తిప్పి కొట్టారన్నారు. తెలంగాణ బార్డర్కు అనుకుని ఉన్న అన్ని స్థానాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులే గెలుపొందారున్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీని అక్కడి ప్రజలు భూస్థాపితం చేశారని తెలిపారు.మహారాష్ట్రలో ఏ విధంగా అయితే ఫలితాలు వచ్చాయో అదే రీతిలో తెలంగాణలో సైతం ఫలితాలు వస్తాయని ధీమావిక్తం చేశారు. ప్రజలకు ఎప్పుడు అబద్దాలతో, మభ్య పెట్టె మాయ మాటలతో రాజకీయాలు చేయొచ్చనే పార్టీలను మహారాష్ట్ర ఎన్నికలు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం భారతీయ జనతా పార్టీదేనని అన్నారు. ఇతర రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని నమ్ముతున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో సైతం ప్రజలు భారతీయ జనతా పార్టీని కోరుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ ,లాలమున్న దినేష్ మాటోలియ, ఆకుల ప్రవీణ్,జోగు రవి, కృష్ణ యాదవ్, రాజేష్ ,శ్రీనివాస్, రఘుపతి, సుభాష్ ,అశోక్ రెడ్డి, స్వామి రెడ్డి ,సుభాష్ ,భరత్, రవి ,నరేష్. తదితరులు పాల్గొన్నారు.

### శాంతిభద్రతలను పరిరక్షించటమే

# మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ,జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి సీఐలు, ఆర్ఐ వివరించారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జ్ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ఐ, సీఐలు అర్మ్డ్ సిబ్బంది డెమో ప్రదర్శన చేపించి తరువాత బెల్లంపల్లి,మంచిర్యాల, జైపూర్ సబ్ డివిజన్ సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్,ఆర్ఐలు వామన మూర్తి మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ సబ్ డివిజన్ ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు ప్రవీణ్,సరిత,ఏ ఆర్, సివిల్ సిబ్బంది 200 మంది పాల్గొన్నారు.



## అంగన్వాడీల్లోని చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**మొదటి పేజీ తరువాయి...**

పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలో స్వచ్ఛమైన త్రాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. అంగన్వాడి పరిసరాలలో దోమలు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రపరచాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని తెలిపారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్య స్థితి లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు.చిన్నారుల ఎత్తు,బరువు ఇతర వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యవంతమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. తరగతి గదుల్లో సున్నాలు వేయించి అన్ని వివరాలు తెలిపే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.ఈ పరిశీలనలో సిడిపిఓ నాగమణి, తాహసిల్దార్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాల తనిఖీకి జాగిలాల వినియోగం

### - జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల

**నిర్మల్ నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

గంజాయి మరియు డ్రగ్స్ కోసం వైఎస్ఆర్ కాలనీ లో శునకాలతో తనిఖీలు చేపట్టిన నిర్మల్ పోలీసులు.శనివారం సాయంత్రం నిర్మల్ పట్టణంలో గల వైఎస్ఆర్ కాలనీ లో పోలీస్ జగిలాలతో జిల్లా ఎస్పీ ఆదేశాలతో డిఎస్పీ గంగా రెడ్డి నేతృత్వంలోని నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ టీం విస్తృత తనిఖీలు చేపట్టటం జరిగింది.మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్లు,నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు చేపడుతూ, మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు.గంజాయి మరియు డ్రగ్స్ సేవించే మరియు రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో ఈ కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ తో పాటు, అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించిన, సాగు చేసిన, సేవించిన, రవాణా చేసిన వారి సమాచారం తెలపాలని,ఈ తనిఖీల్లో ఇస్పెక్టర్లు ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, రామ కృష్ణ, ఎస్ఐలు లింబాద్రి,రవి కుమార్ మరియు జిల్లా డాగ్ స్క్వాడ్ టీం తదితరులు పాల్గొన్నారు.





సూర్య
నేటి దినపత్రిక



## జన్నారంలో కేశవ చంద్ర రమావత్ సినిమా సందడి

**జన్నారం, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల రాఘవేంద్ర టాకీస్ ఆవరణలో శనివారం కేసీఆర్ కేశవ చంద్ర రమావత్ సినిమా సందడిగా మారింది. ముఖ్య అతిథులుగా సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినిమా హీరో రాకింగ్ రాకేష్ తో పాటు నటి సుజాత, గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్ రాఘవేంద్ర యాదవ్ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పూర్ణచందర్ నాయక్, నియోజకవర్గ



పార్టీ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్, సినిమా డైరెక్టర్ గరుడ వేగా అంజి, సినిమా నిర్మాత కిషోర్ కుమార్, ఎన్ ఎన్ రాజు, గర్రెపల్లి సతీష్, అదిలాబాద్ తాజా మాజీ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, స్థానిక మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ మాదాడి సరోజన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినిమా హీరో రాకింగ్ రాకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ ఆశీర్వాదంతో కేసీఆర్ కేశవ చంద్ర రమావత్ సినిమా విజయవంతం అవుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. తాజా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పది సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధితో పాటు గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను, తదితర అంశాలను చిత్రీకరించిన సినిమాను అన్ని వర్గాల ప్రజలు తిలకించి ఆదరించాలన్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవానికి జన్నారం రావడం సంతోషంగా ఉందని ఇక్కడ లంబాడీలు అధికంగా ఉన్నారనే ఆలోచనతోనే సినిమా టీం సభ్యులమంతా రావడం జరిగిందని, తమను భాజా భజంత్రీల మధ్య ఇక్కడి నాయకులు స్వాగతం పలకడం అభినందనీయం అన్నారు. ఈ టాకీస్‌లో ఈ సినిమా 100 రోజులు నడపాలని, దీనితోనే ప్రపంచంలోనే మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. అనంతరం సినిమా టీం సభ్యులతోపాటు స్థానిక నాయకులు కెసిఆర్ సినిమాను వీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఫజల్ ఖాన్, సులువ జనార్ధన్, సిటీమల భరత్ కుమార్, మున్వర్ అలీ ఖాన్, బానావత్ రాములు నాయక్, యాదగిరి సందేశ్ రావు, పోడేటి నరేష్, వల్లాల నర్సాగౌడ్, తదితరులు ఉన్నారు.

### రాగూర్ స్టేడియంలో

## అంతర్గత సింగరేణి క్రికెట్ ఆటలు

**రామకృష్ణాపూర్, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి క్రీడల్లో భాగంగా మందమర్రి ఏరియ లో ప్రతి సంవత్సరం జరిగే వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం రామకృష్ణాపూర్ రాగూర్ స్టేడియమ్ లో క్రికెట్ మ్యాచు లు జరిగాయి అని మందమర్రి ఏరియా కో – ఆర్డినేటర్ సానబోయిన శివ క్రిష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి నాయకులు ఎండి అక్బర్ అలీ, ఇప్పకాయల లింగయ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులు బొగ్గు ఉత్పత్తి తో పాటు ఆరోగ్యమే మహాభాగ్యముగా క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనేందుకు చొరవ చూపిస్తూ ముందుకు వచ్చిన క్రీడాకారులకు క్రికెట్ లో వారి ప్రతిభ ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించి 1) కేకే గ్రూప్, 2) శాంతిఖని గ్రూప్, 3) అధరర్స్ గ్రూప్‌లుగా విభజించి ఇందులో పాల్గొన్న క్రీడాకారుల నుండి ప్రతిభ ఆధారంగా మందమర్రి మెయిన్ క్రికెట్ టీం సింగరేణిలో జరిగే కంపెనీ లెవెల్ సెలెక్షన్స్ జరుగుతాయని తెలిపారు.



## ఉపాధి హామీ పనులపై గ్రామ సభ

**కడెం,నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం మాసాయిపేట గ్రామపంచాయతీలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో చేయవలసిన పనులపై గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామాలలో చెరువుల, పూడికతీతలు, మొక్కల పెంపకం, స్మశాన వాటికల అభివృద్ధి, గ్రావెల్ రహదారులు, సీసీ రోడ్లు, బల్క్



మిల్క్ కూలింగ్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ భవనాల నిర్మాణం గురించి చర్చించారు. అలాగే అభివృద్ధి పనులను గుర్తించారు. ఈ గ్రామ సభలో ఏపిఓ జయదేవ్, టిఏ గణేష్, ఎఫ్ఏ రాజన్న, విడిసి అధ్యక్షులు హేమద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### నేతకాని మహర్ సంక్షేమ సంఘం

## జిల్లా అధ్యక్షుడిగా సునార్కర్ రాంబాబు

**మందమర్రి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.**

నేతకాని మహర్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా మందమర్రి పట్టణానికి చెందిన సునార్కర్ రాంబాబు ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో శనివారం నిర్వహించిన నేతకాని ఆత్మగౌరవ సభలో మంచిర్యాల జిల్లా నేతకాని మహర్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దుర్గం



చిన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ లు సునార్కర్ రాంబాబు ను మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన వారిలో అత్యధికంగా మూడో స్థానంలో కలిగిన నేతకాని కులంలో సమర్థులైన నాయకులు ఉన్నారని అన్నారు. నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నేతకాని హక్కుల కోసం, జాతి అభివృద్ధికై కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి వెంకటేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు జాడి తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి కొండగుర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లక్ష్మీరాజ్యం, కార్యవర్గ సభ్యులు కలాలి భీమయ్య, సదువుల రమణ, దుర్గం శ్రీనివాస్ లు నియామకమయ్యారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ బాలుర గురకులం ప్రతిభ

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల జరిగిన జీల్లా స్థాయి గ్రంథాలయ వారోత్సవాలలో సాంఘీక సంక్షేమ పాఠశాల, కళాశాల బాలుర అసిఫాబాద్.విద్యార్థులు డి.మణికంఠ పెయింటింగ్ -ఫస్ట్ ప్రైజ్.వ్యాసరచన సీనియర్స్ విభాగంలో వరప్రసాద్ -ఫస్ట్ ప్రైజ్ నగేష్ - సెకండ్ ప్రైజ్. వ్యాసరచన జూనియర్స్ విభాగంలో సంజయ్ -ఫస్ట్ ప్రైజ్ శివచైతన్య-సెకండ్ ప్రైజ్ వినయ్-థర్డ్ ప్రైజ్ సాదించారు. ఈ బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆర్ట్ ఉపాధ్యాయులు దేవాజి, లైబ్రరీ ఉపాధ్యాయులు ఉదయకిరన్ మరియు వైస్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీం, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు శంకర్, రాజేంద్రప్రసాద్, కోసరి మహేష్, రాజన్న,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో హలో మాల చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**బెల్లంపల్లి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలవేసి మాలల సింహ గర్జన పోస్టర్ ను శనివారం ఆవిష్కరించిన మంచిర్యాల జిల్లా కన్వీనర్ తొగరి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లాలోని మాలలందరు ఏకమై



ఇంటింటికి ఒకరు డిసెంబర్ 1న మాలల సింహగర్జన సభకు విచ్చేసి మాలల సత్తా చూపించాలని మాలల సింహ గర్జన సభను భారీ ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు కుంభాల రాజేష్, గజేల్లి లక్ష్మణ్,దాసరి వెంకట రమణ, కూన రవి కుమార్,పీక లక్ష్మణ్, ఎరుకల నర్సింగ్ దితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై గేట్ మీటింగ్

**కాసిపేట, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి డివిజన్ కాసిపేట2 గని కార్మికుల సమస్యలపై శనివారం ఏఐటియూసి ఆధ్వర్యంలో గనిపై గేట్ మీటింగ్ నిర్వహించారు. మీటింగ్ కు ఫిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిధులుగా బెల్లంపల్లి బ్రాంచ్ ఇంచార్జ్ చిప్ప నర్సయ్య, బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ లు హాజరయ్యారు.



నాయకులు మాట్లాడుతూ కోల్ కటింగ్ బిట్లు నాణ్యమైనవి రావట్లేదని, బూట్లు నాణ్యమైనవి ఇవ్వాలని, షిఫ్టుల్లో టెక్నీషియన్లకు హెల్పర్లను ఇవ్వాలని, హ్యాండ్ గ్లౌస్ లు, హెల్మెట్లు రావట్లేదని తదితర సమస్యలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం గని మేనేజర్ లక్ష్మీ నారాయణ కు మెమోరాండం ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బొద్దుల వెంకటేష్, కొండపల్లి నర్సయ్య,సుభాష్ చంద్రబోస్, వినయ్ కుమార్, జహీద్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### న్యూ వెల్మల్ జెడ్పి ఉన్నత పాఠశాలకు

## ఆట వస్తువులను అందించిన పూర్వ విద్యార్థులు

**సోన్, నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో గల జెడ్పి ఉన్నత పాఠశాల 2009-10 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాలకు, విద్యార్థులు ఆడుకోవడానికి 5000 రూపాయల విలువ గల ఆట వస్తువులను ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్ కు అందించారు. ఆట వస్తువులు అందించిన పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 23,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ రాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు.నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. వరి పంట పూర్తిగా ఎండిన తరువాత మాత్రమే కోయాలని, హార్వెస్టర్ వినియోగంలో నిర్దిష్ట ఫ్యాన్ వేగాన్ని నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ విస్తరణాధికారులను కేటాయించాలని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్లో నమోదు చేయాలని, వివరాల నమోదు సమయంలో ఐరిస్ సమస్య ఉన్నట్లయితే ఓ.టి.పి. పద్ధతిన నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా



నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం క్లీనర్లను ఉంచడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, జిల్లాలో 40 లక్షల గన్నీ సంచులు అవసరం కాగా 36 లక్షల గన్నీ సంచులు అందుబాటులో ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, కొనుగోలు సమయంలో సంబంధిత రైతులు రశీదు జారీ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల యజమానులు మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.హార్వెస్టర్ యంత్రాల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత యంత్రాల యజమానులు, డ్రైవర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. విస్తరణాధికారులు తమ పరిధిలో భూసారాన్ని కాపాడుతూ పంట మార్పిడి పద్ధతిని అవలంభించి లబ్ది పొందేలా రైతులకు మెళకువలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఉట్నూర్‌లో బీజేపీ నాయకుల సంబురాలు

**ఉట్నూర్ నవంబరు 23 సూర్య మేజర్ న్యూస్**

మహారాష్ట్రలో బీజేపీ పార్టీ ఘనవిజయం సాధించడంతో శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబెద్కర్ చౌక్ వద్ద బీజేపీ నాయకులూ సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులూ టపాకులు కాలుస్తూ ఒకరికొకరు స్వీట్లు తినిపించారు. బిజెపి రాష్ట్ర నాయకుడు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ.. దేశంలో భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గ్రహించిన ప్రజలు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్టీ జాతీయాధ్యక్షుడు జేపి నడ్డ నాయకత్వాన్ని ప్రజలు బలపరిచారన్నారు. అలాగే దేశంలో బిజెపి పార్టీకి ఆదరణ ఎప్పటిలాగే కొనసాగుతుందని ఇదే స్ఫూర్తితో



తెలంగాణలోనూ బిజెపి అధికారంలోకి వస్తామన్నారు. నాయకులు శ్రీరామ్ నాయక్, జగన్ నాయక్, కొండేరి రమేష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

---

## మారుమూల గ్రామాల అభివృద్దే మా లక్ష్యం

### - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బజార్ హత్నూర్,నవంబర్23,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మారుమూల గ్రామమైన చిన్నుమియా తాండలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్.గత కొన్ని రోజులుగా బోథ్ నియోజకవర్గంలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటనలు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ఈరోజు బజార్ హత్నూర్ మండలంలోని చిన్నుమియా తాండ లో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటించారు. గతంలో ఏ ఎమ్మెల్యేలు చేయని సాహసాలు బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మారుమూల గిరిజన ప్రాంతాల్లో, నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా





పర్యటిస్తు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈరోజు చిన్ను మియ తాండ గ్రామానికి విచ్చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద కూర్చొని ప్రజలతో ముచ్చటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు గ్రామానికి ప్రధాన సమస్య రోడ్డు గుర్తించి తక్షణమే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని చిన్ను మియాతాండ గ్రామానికి రోడ్డు సౌకర్యం కోసం కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న చిన్న పెద్ద సమస్యలను త్వరలోనే పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు, యువకులు,నాయకులు, కార్యకర్తలు అందరుపల్గొన్నారు.

---

### సమస్యలకు నిలయం

## బెల్లంపల్లి మున్సిపాలిటి

### - ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్.

**బెల్లంపల్లి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ మేనేజర్ కు ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని



రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని,గత పది,పదిహేను రోజులుగా మంచినీళ్ల రాకపోవడంతో ప్రజలు తీవ్రమైన నీటి ఎత్తడిని ఎదుర్కొంటున్నారని,కనీసం నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని పంపించడం లేదని,చెత్త బండ్లు కూడా రాక ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోతుందని,పాలిటెక్నిక్ కళాశాల రోడ్డుకు ఇరువైపుల వ్యాపారులు చెత్త వేస్తున్నారని,కాలేజ్ దగ్గరి ట్రాన్స్ఫార్మర్ వద్ద చెత్త పేరుకు పోయిందని దీని వల్ల అటు విద్యార్థులకు,బస్తి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని,అదేవిధంగా అనేక వార్డుల్లో డ్రైనేజీలు లేకపోవడంతో నీరు రోడ్డు మీదే ప్రవహిస్తుందని పారిశుద్ధ కార్మికులతో శుభ్రపరచడం లేదని దీనివల్ల దోమలు,ఈగలు విపరీతమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారని,కేవలం కొబ్బరికాయలు కొట్టడానికే అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిమితమయ్యారని, సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని, ప్రజలకు హాని కలిగించే కోనోకార్పస్ చెట్లను తొలగించాలని విన్నవించిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే అన్ని వార్డుల్లో నీటి,రోడ్లు, డ్రైనేజి,పారిశుద్ధ,విద్యుత్తు సమస్యలతో పాటు ఇతర ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల,పట్టణ కార్యదర్శులు ఆరెపల్లి రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**సోన్, నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పాక్ పట్ల, మాదాపూర్ గ్రామాలలో గల జెడ్పి ఉన్నత పాఠశాల ల విద్యార్థులకు శనివారం ఉల్లాస్ ట్రస్ట్ మేనేజర్ మహేందర్ రెడ్డి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. సి ఎస్ ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద మాదాపూర్, పాక్ పట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలకు ఉల్లాస్ ట్రస్ట్ ద్వారా 9 10 తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి చొప్పున మొత్తం పాఠశాలకు 10,000 రూపాయల మొత్తంను, చెక్కు రూపంలో 20వేల రూపాయల చెక్కులను విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి అందించారు. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ ట్రస్ట్ మేనేజర్ మహేందర్ రెడ్డి, ఏడిపి దీపక్ సంజయ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న ఉపాధ్యాయులు శ్రీధర్, రవికుమార్, ఎం సి ఆర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ఆదిలాబాదు ప్రతినిధి,23నవంబర్,సూర్య మేజర్ న్యూస్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి పాఠశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, తదితర అన్ని సంస్థలలో ఆహారాన్ని అందించేందుకు ప్రమాణాలతో కూడిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసీజర్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. మల్టీ డిసిప్లనరీ టాస్క్ ఫోర్సును ఏర్పాటుచేసి గత రెండేళ్లలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగిన హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి సంఘటనలు గల కారణాలను, సమస్యలకు పరిష్కారాలు చూపాలన్నారు. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లతో కూడిన ఫుడ్ సేఫ్టీ టీంను ఏర్పాటు చేయాలని, అందులో పౌరసరఫరాల శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను కూడా చేర్చాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ హాస్టళ్లు,వసతి గృహాలు,అంగన్వాడి కేంద్రాలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని,ఆహార పదార్థాల నిల్వ,వంట పాత్రలను శుభ్రం చేయడం, ఆహారాన్ని వడ్డించడం వరకు క్షుణ్ణంగా అధికారులు తనిఖీ చేయాలని జిల్లాల కలెక్టర్లను సి ఎస్ ఆదేశించారు. భవిష్యత్తులో హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

టెలి కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, గురుకులాలు, కెజీబీవీలు, హాస్టల్స్,



అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భోజనం అందించే ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలన్నారు. వంట పాత్రలు, వంట వండే ప్రాంతం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలన్నారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన పౌష్టికాహార భోజనం పై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. అన్నిరకాల హాస్టల్స్ భోజనం అందించే విధానాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా అధికారులతో ప్రతిరోజు పరిశీలించి నివేదికను అందజేయాలన్నారు. సంబంధిత హాస్టల్స్ ఉన్న పరిధిలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఎంపిడీవోలు, తహసీల్దార్లు వాటిని పర్యవేక్షించాలన్నారు. హాస్టల్స్ ను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పర్యవేక్షించాలని, అంగన్వాడీ కేంద్రాలను సంబంధిత సూపర్వైజర్లు, సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో,బీసీ వెల్ఫేర్ రాజాలింగు, సోషల్ వెల్ఫేర్ అధికారి సునీత,గురుకులాలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పైన లారీ బోల్తా

## ...నిలిచిన వాహనాల రాకపోకలు

భైంసా రూరల్,నవంబర్ 23,సూర్య మేజర్ న్యూస్

గుజరాత్ నుండి విజయవాడకు టైల్స్ లోడ్‌తో వెళ్తున్న లారీ భైంసా నిర్మల్ జాతీయ రహదారి 61 పై మాటేగాం గ్రామం వద్ద గల బ్రిడ్జి వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కి స్వల్ప గాయాలు కాగా ప్రమాద సమయంలో హైవేపై వాహనాలు



లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయ్యింది.సమాచారం అందుకున్న పోలీసులు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా ఆల్టర్నేట్ మార్గాల గుండా ప్రయాణికులను పంపించారు.అనంతరం క్రేన్ సహాయంతో రహదారిపై అడ్డంగా వున్న లారీనీ తొలగించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్. ఆడే గజేందర్

బజార్ హత్నూర్,నవంబర్23,సూర్య మేజర్ న్యూస్

బజార్ హత్నూర్ మండలం దేగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశవు రమణ సోదరుడు పిఏసిఎస్ అసిస్టెంట్ సీఈఓ బజార్ హత్నూర్ పాశవు ఆశన్న గత కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్



ఆడే గజేందర్ వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఆయన వెంట ఏఎంసి.చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి, బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు జల్కె పాండురంగ్, బ్లాక్ కమిటీ అధ్యక్షులు ప్రఫుల్ రెడ్డి సమన్ పెల్లి శేఖర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్, బత్తుల రెడ్డి, ,సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ కానిందే దినేష్, కిషన్, విట్టల్, సూర్యావంశీ, రాథోడ్ రమేష్, జాదవ్ గణేష్, రమేష్, సీనియర్ నాయకులు మహేందర్, గాజుల పోతన్న, పోశెట్టి , ఉమేష్, భోజన్న శేఖర్, చెట్లపల్లి అనిల్, అంకుష్ మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర రాజధానిలో నేతకాని ఆత్మ గౌరవ భవనం మంజూరు చేయాలి

### - నేతకాని మహర్ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు దుర్గం నరేష్

మందమర్రి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నేతకాని ఆత్మ గౌరవ భవనం మంజూరు చేసి, మా ఆత్మగౌరవాన్ని కాపాడాలని నేతకాని మహర్ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు దుర్గం నరేష్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుర్గం నరేష్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి హోదాలో ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలంలో జరిగిన ప్రచార సభలో నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు వెంటనే నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలోని గోదావరి పరివాహక ప్రాంతాలైన ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలోని ఉమ్మడి జిల్లాల పార్లమెంట్ పరిధిలో 35 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అడవిని ఆనుకొని ఉన్న గ్రామాలలో నేతకాని కులస్తులు గణనీయ సంఖ్యలో ఉన్నప్పటికీ ఎస్టీలతో సమానంగా జీవనం సాగిస్తూ సామాజికంగా, ఆర్థికంగా, అక్షరాస్యతలో, రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని నేతకాని కులస్తులు వివిధ పనులు, అవసరాల నిమిత్తం రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు వెళ్లి అక్కడ ఉండాల్సి వస్తే భవన సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే సంఘం సమావేశాలు పెట్టుకోవాలన్న ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మా జాతి బిడ్డల వివిధ అవసరాల రీత్యా దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర రాజధానిలో ఆత్మగౌరవ భవనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో నేతకాని మహర్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామి, మాజి రాష్ట్ర అధ్యక్షులు దుర్గం గోపాల్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## మహారాష్ట్రలో ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

భైంసా టౌన్,నవంబర్ 23,సూర్య మేజర్ న్యూస్

భైంసాలో బిజెపి విజయోత్సవ సంబరాల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేసినచోట మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైందని నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు. మహారాష్ట్రలో ఎన్డీఏకి కూటమి భారీ ప్రభంజనం సృష్టించడంతో భైంసాలోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో టపాసులు పేల్చి, సంబరాలు జరుపుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వ హాయంలో మహారాష్ట్రలోపేదలకుఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు.లాడ్ కీ బహిన్ పథకంతో 60 సంవత్సరాలలోపు ప్రతి ఆడపడు చుకు మహారాష్ట్రలో నెలకు 1500 రూపాయలు ఇచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వాని దేనన్నారు.మహాలక్ష్మి,పథకం ఇస్తానని గద్దెనెక్కి, ఇప్పటికీ ఆడపడుచులకు ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు.తెలంగాణలో ఏదో సాధించామని ఎన్నికల ప్రచారంలో తెలంగాణ మంత్రులు, ముఖ్యమంత్రి, అధికార పార్టీ నాయకులు తిరిగినా, వారి మాటలను నమ్మకుండా ప్రజలు బిజెపి కూటమికి పట్టం కట్టారన్నారు. విజయోత్సవ సంబరాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్డా,భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు సోలాంకి భీమ్ రావ్,శివాజీ పటేల్, బాజీరావ్ పటేల్, వెంగల్ రావ్,కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు,ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న లింగాపూర్ ఎస్సై గంగన్న

ఆసిఫాబాద్ ప్రతినిధి 23 నవంబర్ సూర్య మేజర్ న్యూస్

గంజాయి కేసులలో ఉత్తమ నేర పరిశోధన చేపట్టి గంజాయి తరలిస్తున్న నేరస్తులకు శిక్షపడేలా కృషి చేసిన లింగాపూర్ ఎస్సై సిహెచ్ గంగన్నకు శనివారం హైదరాబాదులో రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గతంలో ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసిన సమయంలో గంజాయి కేసులో ఉత్తమమైన నేర పరిశోధన చేసి గంజాయి తరలిస్తున్న నేరస్తులకు ఐదు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించేలా కృషి చేయడంతో డిజిపి నుంచి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీ మహేష్ భగవత్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు సందీప్ సాండిలా తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన 2,754 మంది కార్మికులకు ఈనెల 27న దీపావళి బోనస్

మందమర్రి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.



సింగరేణిలో 2023-24 సంవత్సరంలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ ను ఈ నెల 27 వ తారీఖున కార్మికుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయనున్నట్లు సింగరేణి సి & ఎండీ బలరాం తెలిపారు. సింగరేణి సంస్థలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1, 2024 నుంచి అక్టోబరు 24, 2024 మధ్య సంవత్సరంలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కార్మికులకు సంబంధించిన పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్( దీపావళి బోనస్) విడుదల చేయనున్నామని, ఈనెల 27వ తేదీన వారి బ్యాంక్ ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందన్నారు. పదవీ విరమణ పొందిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్టంగా 93, 750 రూపాయలు చొప్పున మొత్తం 18 కోట్ల 27 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 27న రిటైర్డ్ కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని శనివారం ఆర్థిక వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను సీ అండ్ ఎండి బలరాం ఆదేశించారు.